RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 73 పేజీలు: 08గురువారం28 ఆగస్టు2025



# గణపతి పూజలో సీఎం దంపతులు

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గీత దంపతులు జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో ఆ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు సీఎం దంపతులతో పాటు కుటుంబ సభ్యులందరికీ తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ పూజా కార్యక్రమంలో రేవంత్ రెడ్డి కూతురు నైమిషా రెడ్డి దంపతులు, సీఎంవో సిబ్బందితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుభీక్షంగా వర్థిల్లాలని ఆ గణనాథుడిని ప్రార్థించినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# తీవ్ర అల్పపీడనం.. రెడ్ అలర్ట్ జారీ




ప్రజా గొంతుక డెస్క్ ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం.. పశ్చిమ వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ అదే ప్రాంతంలో తీవ్ర అల్పపీడనంగా బలపడినట్లు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది.తీవ్ర అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించిందికామారెడ్డి, మెదక్ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు ఈ రెండు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. సిద్ధిపేట, యాదాద్రి, జనగామ, హనుమకొండ, వరంగల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 9 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.





# సీఎం గెటప్లో వినాయకుడి విగ్రహం

ప్రజా గొంతుక డెస్క్ గోషామహల్ నియోజకవర్గం ఆఘాపురలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రైజింగ్ పేరుతో ఈ వినాయకుడిని ఏర్పాటు చేశారు. వైట్ షర్ట్, బ్లాక్ ప్యాంట్, మెడలో ఆకుపచ్చ కండువా వేసుకున్న సీఎం రేవంత్ రెడ్డిని పోలినట్లుగా విగ్రహాన్ని రూపొందించారు.

# మీలాగా ఫామ్ హౌస్ లో కూర్చోలే..

ప్రజా గొంతుక డెస్క్ మీ లాగా ఫామ్ హౌస్ లో కూర్చునే ప్రభుత్వం తమది కాదని అన్నారు. తాము ప్రజల బాగోగులను పట్టించుకుంటామని చెప్పారు. బాగా ప్రభావితమైన మెదక్, కామారెడ్డి జిల్లాలకు సహాయక బృందాలను పంపామన్న భట్టి విక్రమార్క అక్కడ ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం ఎవరి వల్లా కాదన్న విషయం కేటీఆర్ కు తెలిసినా కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని, మీ నాయనలాగా ఫామ్ హౌస్ లో కూర్చుని ప్రజలను పట్టించుకోకుండా తాము ఉండలేదని స్పష్టం చేశారు.



# 1,071 మందిని కాపాడినం



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తృతమైన సహాయక చర్యలను చేపట్టింది. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న 1,071 మందిని సురక్షితంగా బయటకు తరలించామని తెలంగాణ సీఎంవో ప్రకటించింది.అదనంగా, వరద ప్రభావిత ప్రాంతాల్లో 1,000 మందికి ఆహార సరఫరా జరిగిందని వెల్లడించింది. ఈ ఆపరేషన్లలో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ స్థానిక పోలీసు బృందాలు పాల్గొన్నాయి.



# వరద బాధితులను రక్షించేందుకు హెలికాప్టర్ పంపండి

ప్రజా గొంతుక డెస్క్ వరద సహాయక చర్యలపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్.. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో వరదల్లో దాదాపు 30 మంది చిక్కుకున్నారని తెలిపారు. బాధితులను కాపాడేందుకు వైమానికదళ హెలికాప్టర్ పంపాలని కోరారు. బండి సంజయ్ విజ్ఞప్తిపై రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. వైమానికదళ హెలికాప్టర్ పంపాలని హకీంపేటలోని డిఫెన్స్ అధికారులను ఆదేశించారు. వరద సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిద్ధంగా ఉందని బండి సంజయ్ తెలిపారు.



# బీహార్‌లో ఎన్డీఏ ఓడిపోతుంది

ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల కమిషన్‌ను కీలుబొమ్మగా మార్చిందని విమర్శించారు. ఎన్నికలు న్యాయమైన రీతిలో జరిగితే, రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఓడిపోతుందని ఆయన జోస్యం చెప్పారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో బీహార్‌లో జరుగుతోన్న 'ఓటరు అధికార్ యాత్ర'లో పాల్గొన్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ముజఫర్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. మోదీ నేతృత్వంలోని కేంద్రం.. ఎన్నికల సంఘాన్ని రిమోట్ కంట్రోల్ ద్వారా నడుపుతూ దానిని కీలుబొమ్మగా మార్చిందని ఆరోపించారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం28 ఆగస్టు2025

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 27: మెదక్ జిల్లా.శివంపేట మండల వ్యాప్తంగా నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా భారీగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, మండల అధ్యక్షులు పెద్దపులి రవి, జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల గార్లు మాట్లాడుతూ, గ్రామాలలో చెరువులు కుంటలు అన్ని నిండి పొంగి పొర్లుతున్నాయి కాబట్టి లోతట్టు ప్రాంతాలలోకి, చెరువుల్లోకి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లొద్దని, ప్రజలు ఏదైనా అత్యవసరమైన పనులు ఉంటేనే తప్ప బయటకు బయటకు వెళ్లొద్దని, శిథిలావస్థలో ఉన్న పెంకుటిండ్లలో పాత ఇండ్లల్లో ఎవరు నివాసం ఉండొద్దని, చిన్న పిల్లలను బయటకు పంపొద్దని అలాగే గ్రామాలలోని రైతులు, ప్రజలు విద్యుత్ షాక్ బారిన పడకుండా ఉండాలని, విద్యుత్ స్తంభాలను ఎవరు ముట్టుకోవద్దని మరియు తడి బట్టలతో తడిచిన చేతులతో విద్యుత్ తీగలను, స్విచులను తగలవద్దని ఇండ్లల్లో తడిసిన నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్త పడాలని ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగినెలపై పడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఈ విషయం పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అలాగే అధికారులు కూడా నిరంతరం ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని తెలియజేశారు..




# నేషనల్ క్రికెట్ ఛాంపియన్షిప్ ట్రోఫీ కైవసం చేసుకున్న ఎన్ఎస్కెకె

కుత్బుల్లాపూర్ ఆగస్టు 27 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ ఆగస్టు 26నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా. క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ఆగస్ట్ 21 నుండి 25 వరకు నిర్వహించిన "మేడ్చల్ జిల్లా క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ లో మొత్తం 95 జూనియర్ కళాశాల నుంచి 7 మ్యాచ్ లు అన్ని గెలిచి ఎన్ . ఎస్ కే.కే విద్యార్థులు ఘన విజయం సాధించారు.ఫైనల్ మ్యాచ్ శ్రీ విద్యా కళాశాల, ఎన్.ఎస్ కే. కె. కళాశాల ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన శ్రీ విద్యా కళాశాల విద్యార్థులు బ్యాటింగ్ ఎంచుకోగా ఎన్. ఎస్. కే. కే బౌలర్లు అద్భుత ప్రదర్శన తో "37 " పరుగులకే 7 వికెట్లకి పరిమితం చేశారు.తరవాత బ్యాటింగ్ కి దిగిన ఎన్.ఎస్.కే. కే.ఓపెనర్స్ విగ్నేష్ ప్రదీప్ కేవలం 3 ఓవర్లలో లక్ష్యం ఛేదించి ఛాంపియన్ ట్రోఫీ ను గెలిచారు. ఈ ట్రోఫీ లో అద్భుత ప్రదర్శన కనబరచిన "గాదె అన్వేష్ రెడ్డి కి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డ్ దక్కింది. ఈ విజయం సాధించిన విద్యార్థులను ఎస్.ఎస్.కే. కే.విద్యా సంస్థల చైర్మన్ టీవీ ఉత్తమ నాయర్, సెక్రటరీ బాబు కమిటీ సభ్యులు సురేష్ కళాశాల ప్రిన్సిపల్ సూర్య చారి,అధ్యాపక బృందం ,కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఏడాతేరిపిలేని వర్షం రోడ్లన్నీ జలదిగ్బంధం.

చరిత్ర లో మొదటి సారి భారీ వర్ష పాతం నమోదు. కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి . కరుణాకర్ "కామారెడ్డి జిల్లానువర్షం చుట్టుముట్టింది. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న ఏకధాటి వర్షాలకు జిల్లా మొత్తం అతలాకుతలమైంది. చెరువులు నిండి, వరదంతా రోడ్లపై నుంచి పారుతుండగా ఎక్కడికక్కడే వాహనాల నుంచి పోయి రాకపోకలు స్తంభించాయి. భిక్కనూర్ తలమడ్ల రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్ కొట్టుకపోవడంతో రైళ్ల రాకపోకలు కూడా నిలిచిపోయాయి. జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణానికి చుట్టుపక్కల నుంచి వచ్చే దారులన్నీ నీటితో పారుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి పట్టణంలో హౌసింగ్ బోర్డ్ వద్ద నీటిలో మూడు కార్లు కొట్టుకుపోయాయి. 44వ నెంబర్ జాతీయ రహదారిపై జంగంపల్లి శివారులో నీరు రోడ్డుపై నుంచి పారడంతో నిజామాబాద్– హైదరాబాద్ వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.భారీ వర్షంతో కామారెడ్డి అతలాకుతలం అవుతోంది. రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. డ్రైనేజీల నీరు ప్రధాన రహదారులపైకి చేరుతున్నాయి. ముఖ్యంగా నిజాంసాగర్ రహదారి నుంచి వచ్చే వాహనదారులకు కామారెడ్డి వచ్చే మార్గాలు దాదాపు ముసుకుపోయే పరిస్థితి ఎదురైంది. జీవదాన్, లయోల స్కూల్ చౌరస్తా వద్ద విద్యానగర్ కాలనీ నుంచి వచ్చే నీరు రహదారిని బ్లాక్ చేసింది. దాంతో అతికష్టంగా ఒకవైపు మాత్రమే వాహనాలు వెళ్తున్నాయి. అదికూడా వాహనాల సైలెన్సర్లలోకి నీళ్లు వెళ్లి ఎక్కడ వాహనం ఆగిపోతుందోనన్న భయంతో వాహనదారులు వెళ్తున్నారు.దేవునిపల్లి నుంచి ఎన్జీఓస్ కాలనీ, విద్యానగర్ సాయిబాబా ఆలయం నుంచైనా వెళదామంటే రోడ్లపై నీరు పారుతోంది. మరోవైపు నిజాంసాగర్ చౌరస్తా వద్ద కొత్త బస్టాండ్ నుంచి వచ్చే వరకు



# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ఎస్సై యుగంధర్ గౌడ్ వలిగొండ ప్రజా గొంతుక భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవరు బయటకి వెళ్ళవద్దని అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు విద్యుత్ స్తంభాలు చెట్ల కింద కానీ నాలాల ప్రవహించే ప్రదేశాలలో నిలబడకూడదని తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని ఏదైనా అత్యవసరమైతే సమాచారం అందించాలని ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు

# ఘనంగాగణనాథుడికి మొదటి పూజ



ప్రజా గొంతుక ఆగస్టు 27 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ శ్రీ ఆంజనేయ రామసహిత సత్యనారాయణ స్వామి దేవాలయం లో గణనాథుడికి మొదటి పూజ విగ్రహ దాత రావిరాల శ్రీనివాసులు భార్గవి గార్లచే మొదటి పూజ ప్రారంభోత్సవం పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిరం దాసు వెంకటేశ్వర్లు ,మునిని రమేషు, అప్పం అజయ్ ,ఈడెం రవి, రాపోలు రామకృష్ణ కిట్టు, నామని అనిల్ ,అప్పం ప్రకాష్, రాపోలు మధు, బొడ్డు చలపతి, కర్నాటి సురేష్ ,ఏలే ముత్యాలు, సిరందాసు వినోద్ కుమార్, కుక్కుడాల మార్ కొండయ్య పులిజాల గోవర్ధన్, ఆలయ కమిటీ సభ్యులు. భక్తులు పాల్గొన్నారు

## ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి ప్రక్కన

# అక్రమ నిర్మాణాలను తొలగించండి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బఫర్ జోన్లు..ఎఫ్ టి ఎల్ జోన్లు పట్టించుకోకుండా విచ్చలవిడిగా కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇస్తే.. ఇంతే ఉంటుందని పలువురు బహిరంగంగా జిల్లా వ్యాప్తంగా విమర్శలు చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం అధికారుల పనితీరును స్పష్టం చేస్తుందని తెలుస్తోంది. ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామానికి సమీపంలోని ఓ గార్డెన్ నిర్మాణం వలన ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారికి పలుమార్లు మరమ్మత్తుల పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చుచేసిన ప్రభుత్వ యంత్రాంగాలు కనీసం ఆ గార్డెన్ కు ఉన్న అనుమతులపై నోరు మెదపకపోవడం చర్యలు తీసుకోకపోవడంతో ప్రతి సంవత్సరం అకాల వర్షాలు భారీ విపత్తులకు పందిళ్లపల్లి గ్రామం వద్ద ఏరును తలపించే దృశ్యాలు కనిపిస్తూ ఉంటాయి. ప్రభుత్వాలు మారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తో భవిష్యత్తులో పెనుముప్పు సంభవించే అవకాశం ఉన్నదని వాహనదారులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఆ గార్డెనుకు ఉన్న అనుమతులుపై సమగ్ర విచారణ చేసి నిత్యం రద్దీగా ఉండే ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిని కాపాడడంతోపాటు ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గార్డెన్ ఆక్రమణలు తొలగించాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఖమ్మం గుమ్మానికి కేవలం 9 కిలోమీటర్లు దూరంలో ఒక గార్డెన్ వ్యవహారంతో ప్రజలు ప్రతి ఏడాది ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వర్షాకాలంలో రాకపోకలు సాగించాల్సిన దుస్థితిపై జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు ప్రయాణికులు స్థానికులు కోరుతున్నారు.





# వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే

## మదన్ మోహన్ ముందుండి పర్యవేక్షణ

కామారెడ్డి /ఎల్లారెడ్డి ప్రజా గొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.ఎల్లారెడ్డి నియోజకవర్గం గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో తీవ్ర ప్రభావానికి గురవుతోంది. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో అనేక గ్రామాలు జలమయం కాగా, రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పలు లోతట్టు ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని భావించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు, ఎల్లారెడ్డికి చేరేందుకు ప్రయత్నించారు. అయితే, మెదక్, కామారెడ్డి, రామాయంపేట, కుచనపల్లి వంటి అన్ని మార్గాలు వరదల కారణంగా మూసివేయబడ్డాయి.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే హవేళి ఘన్పూర్ వద్ద ఎల్లారెడ్డి ఆర్డీవో మరియు ఉన్నతాధికారులతో సమావేశమై, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించేందుకు అధికారులను ఆదేశించడం జరిగింది. రాజంపేట్ మండలంలోని కొండాపూర్, నడిమి తండా గ్రామాలు ఎల్లాపూర్ తండాలు వరదలతో అత్యంత ప్రభావితమయ్యాయి. ఈ ప్రాంతాల పరిస్థితిపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా చర్చలు జరిపి, అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరదల బారిన పడిన 10 మందిని ఎన్డీఆర్ఎఫ్ బృందం సురక్షితంగా రక్షించింది. ఈ రెస్క్యూ ఆపరేషన్పై ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు కలెక్టర్ మరియు ఎస్పీతో నిరంతరంగా మాట్లాడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు."ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించి ప్రజలకు సహాయం అందించాలి. మానవతా విధి మనందరి బాధ్యత. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలి," అని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు పిలుపునిచ్చారు.



# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ విదంగా అన్నారు.వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలిని తెలిపారు.అదేవిధంగా ప్రజలు ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలి.ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండి మలేరియా,డెంగ్యు,టైఫాయిడ్ జ్వరాలు రాకుండా ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి.రైతులు పొలాల గట్ల వెంబడి జాగ్రత వహిస్తూ పాము కాటుకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు.రెండు రోజులకి మించి జ్వరం ఉంటే తప్పని సరిగా దగ్గరలో ఉన్న ఆస్పత్రిని తప్పకుండ సందర్శించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు మరియు రక్త పరీక్షలు కూడా అందుబాటులో ఉంచడం జరిగింది.కాబట్టి ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

# మక్తల్ అసెంబ్లీ పరిధిలో వెంటనే బస్సులు నడపాలి బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-ఆగస్టు 27 బుధవారం ఉదయం పదిగంటల ప్రాంతంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగాబహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని దేశించి కెవి నరసింహ మాట్లాడుతూ గత నెల రోజులు కావస్తున్నా మక్తల్ అసెంబ్లీ పరిధిలో ఉన్న చాలా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపడం లేదని అన్నారు అయితే ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో చుట్టూ గ్రామాలలో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఒక శాపంలా తయారయిందని ఆయన అన్నారు పాఠశాలకు వెళ్లడానికి బస్సుల సౌకర్యం లేకపోవడంతో అటు చదువులకు దూరమై ఇటు తల్లిదండ్రులకు భారమై మధ్యలో చదువులు ఆపేసి నిరక్షరాశులుగా కావడానికి ఇంతకంటే దరిద్రం ఏముంటుంది అని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాలలో ఎంత కొంత చదువు నేర్చుకుని ప్రయోజకులు కావాలంటే ప్రభుత్వం ఉన్న ఆర్టీసీ బస్సులను సైతం నిలిపివేయడంలో పేద విద్యార్థులు ఏ విధంగా బాగుపడాలో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు అసెంబ్లీ పరిధిలో వెంటనే బస్సులో నడపకపోతే పిల్లలు పిల్లలతో పాటు తల్లిదండ్రులతో పాటు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిపోను ముట్టడిస్తామని కెవి నరసింహ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు ఉపాధ్యక్షులు పరుశురాం మక్తల్ పట్టణ అధ్యక్షులు జి లక్ష్మణ మాక్తల్ జే భీమేష్ కృష్ణ మండల అధ్యక్షులు చేగుంట మారెప్ప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





వెంకటాపురం ఆగస్టు 27 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం శివాలయం వద్ద నేడు గణనాథులు కొలువు ధీరనున్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడలా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేశారు. గణేశ్ నవరాత్రోత్సవాలు నిర్వహించేందుకు భక్తులు ఘనంగాసిద్ధమయ్యారు. నిర్వాహకులు ఎవరి స్థాయిలో వారు మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేడు వాడవాడలా బొజ్జ గణపయ్య వెలిసి బుధవారం అందుకోనున్నాడు. శరణు శరణు లంబోదర అంటూ భక్తులు తమ ఇళ్లల్లో తొలి పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శోభాయాత్రలు, ర్యాలీలతో డప్పుచప్పుళ్ల మధ్య వినాయకుడిని తీసుకెళ్లి మండపాల్లో ప్రతిష్ఠించేందుకు సిద్ధమయ్యారు. వినాయక చవితిని పురస్కరించుకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విగ్రహాలను నెలకొల్పి, తొమ్మిది రోజులపాటు భక్తులు పూజలు: చేయనున్నారు. నేటి నుండి భక్తి గేయాలు, భజనలు, మైకుల మోతలతో గ్రామాలు మారుమ్రోగనున్నాయి. అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ నిర్వాహకులు పెద్దఎత్తున మండపాల ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మందపాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచామృతాభిషేకం నూతనవస్త్రాలంకరణలు చేయనున్నారు. అర్చకులు, వినాయకుడి దగ్గర పూజలు చేసి వారి మొక్కులు చెల్లించుకుని కొబ్బరికాయలు ప్రసాదం, ఆ వినాయకుడికి నైవేద్యంగా సమర్పించి ఈ సంవత్సరం అంతా ఏ విఘ్నాలు లేకుండా చేసిన పనిలోనూ,ఉత్తి, వ్యాపారులోను, ఏ విఘ్నాలు, లేకుండా చూడాలని మరియు చేసే పనిలో వ్యాపారాలలో లాభాలు రావాలని ఆ విఘ్న వినాయకుని పూజలు చేసి తమ కోరికలను నెరవేర్చాలని కోరుకున్నారు.



## రామారెడ్డి యువసేన యూత్ ఆధ్వర్యంలో కొలువుదిరిన గణపయ్య

రామారెడ్డి. ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో యూవసేన యూత్ ఆధ్వర్యంలో గాంధీ వద్ద నేడు గణనాథులు కొలువు ధీరనున్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడలా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేశారు. గణేశ్ నవరాత్రోత్సవాలు నిర్వహించేందుకు భక్తులు ఘనంగా సిద్ధమయ్యారు. నిర్వాహకులు ఎవరి స్థాయిలో వారు మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేడు వాడవాడలా బొజ్జ గణపయ్య వెలిసి బుధవారం అందుకోనున్నాడు. శరణు శరణు లంబోదర అంటూ భక్తులు తమ ఇళ్లల్లో తొలి పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శోభాయాత్రలు, ర్యాలీలతో డప్పుచప్పుళ్ల మధ్య వినాయకుడిని తీసుకెళ్లి మండపాల్లో ప్రతిష్ఠించేందుకు సిద్ధమయ్యారు. వినాయక చవితిని పురస్కరించుకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విగ్రహాలను నెలకొల్పి, తొమ్మిది రోజులపాటు భక్తులు పూజలు: చేయనున్నారు. నేటి నుండి భక్తి గేయాలు, భజనలు, మైకుల మోతలతో గ్రామాలు మారుమ్రోగనున్నాయి. అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ నిర్వాహకులు పెద్దఎత్తున మండపాల ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మందపాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచామృతాభిషేకం నూతన వస్త్రాలంకరణలు చేయనున్నారు. అర్చకులు, వినాయకుడి దగ్గర పూజలు చేసి వారి మొక్కులు చెల్లించుకుని కొబ్బరికాయలు ప్రసాదం, ఆ వినాయకుడికి నైవేద్యంగా సమర్పించి ఈ సంవత్సరం అంతా ఏ విఘ్నాలు లేకుండా చేసిన పనిలోనూ,ఉత్తి, వ్యాపారులోను, ఏ విఘ్నాలు, లేకుండా చూడాలని మరియు చేసే పనిలో వ్యాపారాలలో లాభాలు రావాలని ఆ విఘ్న వినాయకుని పూజలు చేసి తమ కోరికలను నెరవేర్చాలని కోరుకున్నారు.

## అసమర్థత మోడీ దేశమంతా యూరియా కొరత


ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఎన్డీఏకు మద్దతు హఫీజ్ మొల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 27 )యూరియాను రాష్ట్రాలకు సరఫరు చేసే అధికారం కేంద్రానికి ఉంది కానీ రాష్ట్రాలకు సరిపడ్డ యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఉత్తరప్రదేశ్ బీహార్ రాజస్థాన్ పంజాబ్లో యూరియా కొరత అధికంగానే ఉంది అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మూల్సాబ్ పేర్కొన్నారు, ఇదిలా ఉంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ వల్లే యూరియా కొరత ఏర్పడిందని అంటుంది కానీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్ ఢీ ఎ సపోర్టు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## నిడమనూర్ లో దోమల బెడద ఎస్సీ కాలనీలో పేరుకుపోయిన చెత్త...

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:27నల్గొండ జిల్లా నిడమనూరులో వర్షాకాలం కారణంగా దోమలు విపరీతంగా పెరిగి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పారిశుద్ధ్య లోపం, చెత్త గుట్టలు, కాలువలు శుభ్రం చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. గ్రామస్తులు వెంటనే శుభ్రతా చర్యలు, దోమల మందు స్ప్రే చేయాలని పంచాయతీ అధికారులను కోరుతున్నారు.





# అగ్ని ప్రమాదంలో పూరిగుడిసె దగ్ధం

అధైర్య పడకండి ఆదుకుంటాం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 27)ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో నివాస పూరి గుడిసె దగ్ధమైన ఘటన మెదక్ మండలం మాచవరం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన సాంగ కుమార్ నివాసం ఉంటున్న పూరిగుడిసె దగ్ధమైంది. ఈ ఘటనలో తమ పొలం విక్రయించగా వచ్చిన సొమ్ము రూ. 3.75లక్షలు, వ్యవసాయ పొలం పట్టా పాసు పుస్తకాలు, 40 తులాల వెండి, సామగ్రి, నిత్యావసర వస్తువులు కాలి బూడిదయ్యాయి.. ఈ ప్రమాదంతో తాము వీధిన పడ్డామని బాధితుడు కుమార్ వాపోయాడు. కాగా, మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. తక్షణ సాయం కింద 25 కిలోల బియ్యం అందజేశారు. సర్వస్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు. పొలం విక్రయించగా వచ్చిన డబ్బు సైతం... తమ కుటుంబానికి చెందిన మాచవరంలోని రెండు గుంటల భూమిని విక్రయించగా వచ్చిన డబ్బు సైతం అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైందని బాధితుడు కుమార్, అతని భార్య లావణ్య, పిల్లలు చరణ్, గుణారర్, అతని తల్లిదండ్రులు లక్ష్మయ్య, అంజమ్మ రోధిస్తూ తెలిపారు, పొలం విక్రయించగా వచ్చిన సొమ్ము రూ.3.75 లక్షలతో ఇల్లు నిర్మించుకుందామని నివాస గుడిసెలో ఆ డబ్బులు దాచినట్టు తెలిపారు. అధైర్యపడకండి.. అదుకుంటాం! మెదక్ ఎమ్మెల్యే. మైనంపల్లి రోహిత్ రావు అగ్ని ప్రమాదంలో నివాస పూరిగుడిసె. కాలిపోయి రోడ్డున వద్ద దళిత బిడ్డలను అన్నివిధాలుగా ఆదుకుంటానని మెదక్ ఎమ్మెల్యే వా. మైనంపల్లి రోహిత్ రావు భరోసానిచ్చారు. ఆయన మంగళవారం మాచవరం గ్రామానికి వెళ్ళి బాధిత కుటుంబాల సభ్యులను ఓదార్చారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసు కున్నారు. బాధిత కుటుంబానికి రెండు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కేసి మెంచు నగేశ్ను ఫోన్లో ఆదేశించారు. అలాగే విద్యుత్ శాఖ తరపున నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సిద్ధార్థ గ్రూప్స్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాస చౌదరి పరామ ర్శించారు. బాధిత కుటుంబం నివాసం ఉండడానికి తమ స్కూల్లో ఆశ్రయం కల్పించనున్నట్టు ప్రకటించారు. వారి వెంట పేరూర్ గ్రామ మాజీ సర్పంచ్ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హఫీజోద్దీన్, మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడూరు ఆంజనేయులు, కౌన్సిలర్ మాజీ మంగమోహన్ గౌడ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 27 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ రోడ్డు నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు



## పట్టించుకోని అధికారులు!!

శుభ్రం చేసుకున్న కాలనీ వాసులు!!కుత్బుల్లాపూర్ ఆగస్టు 27 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ ఎంఎన్ రెడ్డి కాలనీ ఫేస్ 1 గణపతి మండపం ముందు అకాల వర్షం కారణంగా మురుగునీరు పేరుకుపోయిన నీటిని తొలగించమని అధికారులకు పలుమార్లు ఫోన్లు చేసి చెప్పినా వారు స్పందించకపోవడంతో కాలనీ అధ్యక్షులు సంపద గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులే స్వయంగా శ్రమధానం చేసి శుభ్రం చేసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అన్ని గణపతి మండపాల వద్ద తగు చర్యలు తీసుకోవాలని గణపతి మండపాల దగ్గర బ్లీచింగ్ చేపించాలని విజ్ఞప్తి చేశారు.





## జిల్లా ప్రజలకు, అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు27వినాయక చవితి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాధునికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అధికారులకు,సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు,జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా సోదరభావంతో నిర్వహించుకోవాలనీ తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల పాటిస్తూ సహకరించాలని తెలిపారు.ఈ పూజ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్.ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను, నరసింహ,హరిబాబు,ఎస్ఐ సైదా బాబు, ఆర్ ఎస్ఐలు కళ్యాణ్ రాజ్,రాజీవ్,అఖిల్, సాయి రామ్,శ్రావణి,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సబ్ డివిజన్ సర్వసభ్య సమావేశము

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చౌటుప్పల్ సబ్ డివిజన్ సర్వసభ్య సమావేశము డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్ ఆధ్వర్యంలో చౌటుప్పల్లో నిర్వహించబడినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి సూత్రావే అమర్నాథ్ పాల్గొన్నారు ఈ సమావేశంలో చౌటుప్పల్ సబ్ డివిజన్ లీడర్ గా సయ్యద్ మిస్బావుద్దిన్ ( బాబ్ జానీ )ఎల్ ఎంచౌటుప్పల్ సెక్షన్ లీడర్ గా కడగంచి ప్రభు, ఆర్టిసన్నారాయణపూర్ సెక్షన్ లీడర్ గా మీసాల శ్రవణ్ కుమార్పోచంపల్లి సెక్షన్ లీడర్ ముతాపురం బాబురావుఈ ఆర్ ఓ చౌటుప్పల్ సెక్షన్ లీడర్గా పి మహేందర్ రెడ్డిఎన్నుకోవడం జరిగింది.వీరందరినీ నాలుగు సెక్షన్ల కార్మికులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి అమర్నాథ్ మాట్లాడుతూ విద్యుత్ వ్యవస్థలో ఎంతటి విపత్కర పరిస్థితిలోనైనా ప్రాణాలను సైతం పనంగా పెట్టి విద్యుత్ కార్మికులు పనిచేస్తున్నారని వారి హక్కుల కోసం 1104 యూనియన్ ముందు ఉండి పోరాడుతుందని ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేసే వరకు తమ పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి పి.తిరుమలయ్య డివిజన్ కార్యనిర్వహక అధ్యక్షులు సురేందర్ రెడ్డి డివిజన్ కోశాధికారి మేకల సురేష్ భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్ శ్రీరామ్ రెడ్డి వెంకటేష్ మహేష్ సురేష్ సత్యనారాయణ దుబ్బాక స్వామి అక్బర్ సంతోష్ రెడ్డి జాంగిర్ అలీ సత్తిరెడ్డి మధు శ్రీనివాసు సూర్యనారాయణ ప్రభాకర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పాశం అప్పారావు ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహించటం జరిగింది. ఈ మహాసభల్లో ఖమ్మం జిల్లా రామ నర్సయ్య నగర్ గ్రామం నుండి అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పాశం అప్పారావు ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం రామ నరసయ్య నగర్ గ్రామ కమిటీ తరపున పాశం అప్పారావుకి అభినందనలు తెలియజేశారు.





# కామారెడ్డి జిల్లాకు భారీ వర్షాల నేపథ్యంలో. జిల్లా యంత్రాంగం తో పాటు రాష్ట్ర స్థాయి బృందం సహాయక చర్యలు.




కామారెడ్డి 27 ఆగస్టు 2025.భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగంతో పాటు రాష్ట్రస్థాయి నుండి ప్రత్యేక బృందాలు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి. ప్రజాగొంతుక.న్యూస్ ప్రతినిధి. కరుణాకర్. జిల్లాలో వరుసగా కురుస్తున్న అధిక వర్షాల వలన జిల్లా వ్యాప్తంగా చెరువులు, ప్రాజెక్టులు, చెక్ డ్యాములు పూర్తిగా నిండి ప్రమాదకరంగా మారాయని నీటి వనరుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లరాదని సూచించారు. అదేవిధంగా అత్యవసరం అనుకుంటే తప్ప ఎట్టి పరిస్థితులలో ఈ భారీ వర్షాల సమయంలో ప్రయాణాలు చేయరాదని ముఖ్యంగా వాగులు, నదులు, ఒర్రెల వద్ద బ్రిడ్జిలపై నుండి ప్రయాణించేటప్పుడు ఒకసారి ముందు నీటి ప్రవాహంలో పరిశీలించి ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తర్వాతనే వెళ్లాలని, ప్రభుత్వ అధికారుల ఆదేశాలను పాటించాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు, పాత భవనాలకు, పాటుపడ్డ ఇండ్లకు దూరంగా ఉండాలని సూచించారు. చేపల వేటకు వెళ్లరాదని, పొలాలకు మరియు పశువులను మేపేందుకు వాగులు, ఒర్రెలు దాటి వెళ్లరాదని ప్రజలకు సూచించారు. జిల్లా ప్రజలను వరదల సమయంలో ఆదుకునేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, రాష్ట్రస్థాయి నుండి ప్రత్యేక బృందాలు వస్తున్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడ్డ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069 సమాచారం అందించాలని లేదా సమీప అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.అధికారులు కూడా 24 గంటలు అప్రమత్తంగా ఉండి ఈ భారీ వర్షం సమయంలో ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. లో లెవెల్ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుచేసి పునరావాసం కల్పించాలని, లో లెవెల్ కాజ్వేలు, బ్రిడ్జ్ లో పైనుండి ప్రజలు ప్రయాణం చేయకుండా బారికెట్స్ ఏర్పాటు చేయాలని, ప్రమాదకరంగా ఉన్న నీటి వనరుల లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వరదల సందర్భంగా ప్రజలను రక్షించేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు రాష్ట్ర స్థాయి నుంచి కూడా ప్రత్యేక బృందాలు జిల్లాకు వస్తున్నాయని తెలిపారు.



# నాగార్జున సాగర్ జలాశయానికి తగ్గుముఖం పట్టిన వరద ప్రవాహం

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు: 27 నల్గొండ జిల్లా సాగర్ జలాశయానికి వరద తగ్గుముఖం పడుతోంది. దీంతో వరుసగా గేట్లను మూసివేస్తున్నారు. 26 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 08 క్రస్ట్ గేట్లను మూసి వేశారు. ప్రస్తుతం 18 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 2,63,829 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ జలాశయం నుంచి దిగువ కృష్ణానదిలోకి స్పిల్వే మీదుగా 1,91,815 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

# చౌటుప్పల్ యాక్సిడెంట్‌లో గాయపడిన ఏపీ ఏఎస్పీ ప్రసాద్‌మృతి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ హైదరాబాద్‌లోని చౌటుప్పల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఏపీ అడిషనల్ ఎస్పీ ప్రసాద్ మృతిచెందారు. ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రిలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. గత నెల 26న చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద స్కార్పియో వాహనానికి జరిగిన యాక్సిడెంట్‌లో డీఎస్పీలు చక్రధరరావు, శాంతరావు అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన ఏఎస్పీ ప్రసాద్ చికిత్స పొందుతూ బుధవారం మరణించారు.

# విద్యా బోధన బాధ్యత అంగన్‌వాడీ లకే అప్పగించాలి -జి. పద్మ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 27 /కొత్తగూడెం: ప్రీ-ప్రైమరీ, పీఎం శ్రీ విద్యా కార్యక్రమాలను అంగన్‌వాడీ కేంద్రాలకే అప్పగించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి జి. పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తగూడెం సీఐటీయూ కార్యాలయంలో




జరిగిన అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పట్టణ మహాసభలో ఆమె మాట్లాడారు. ఈ సభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షురాలుగా శైలజ, కార్యదర్శిగా కళావతి, కోశాధికారిగా రత్నకుమారి ఎన్నికయ్యారు.అంగన్‌వాడీల ప్రధాన డిమాండ్లుపద్మ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం అంగన్‌వాడీ వ్యవస్థను క్రమంగా నిర్వీర్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాలుగా ఆరేళ్ల లోపు పిల్లలకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తూ వారి శారీరక, మానసిక అభివృద్ధికి కృషి చేస్తున్న అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.అంగన్‌వాడీల ప్రధాన డిమాండ్లు: ప్రీ-ప్రైమరీ, పీఎం శ్రీ విద్య: ఐదేళ్ల లోపు పిల్లలను విద్యా శాఖకు అప్పగించడం సరికాదని, ఈ విద్యా బోధన బాధ్యతను అంగన్‌వాడీలకే అప్పగించి, వారికి అదనపు వేతనం చెల్లించాలి. బీఎల్ఓ వంటి అదనపు పనుల నుండి అంగన్‌వాడీలను తొలగించి, వారిని కేవలం విద్యా బోధనకు మాత్రమే పరిమితం చేయాలి. ఐసీడీఎస్ శాఖకు ప్రభుత్వ నిధులు పెంచి, మౌలిక వసతులు కల్పించాలి.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.పోషణ్ ట్రాకర్ యాప్‌లో ఉన్న పేస్ క్యాప్చర్ (ఎఫ్ ఆర్ ఎస్ )విధానాన్ని రద్దు చేయాలి. 2జీ ఫోన్లలో ఈ యాప్ సరిగా పనిచేయడం లేదని, నాణ్యమైన 5జీ ఫోన్లు, నెట్ సౌకర్యం, ట్యాబ్‌లు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, లిక్కి బాలరాజుతో పాటు యూనియన్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కుల్కచర్ల
ఎస్ఐ.రమేష్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల ప్రజలు రానున్న మూడు రోజుల పాటు అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి రెండు మండలాల ప్రజలు ఈ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పై రెండు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు రెండు మండల ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ వర్షాలకు పిల్లలను బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని అన్నారు.వాహన చోదకులు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తతో వెళ్లాలని తెలిపారు.రైతులు పొలాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి.గణేష్ మండపాల దగ్గర కమిటీ సభ్యులు విద్యుత్ తీగల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ముఖ్యంగా కూలీ పోయే స్థితిలో ఉన్న పాడుబడ్డ,లేదా శిథిలావస్తకు చేరువైన ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.దీంతో పాటు కొన్ని ప్రాంతాలలో చెరువులు,వాగులు నిండు కుండలాగా మారినావి. చూడడానికి కాని చేపలు పట్టడానికి సరదా కొరకు వెళ్లరాదని,విటన్నిటికి బాధ్యత తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు.అదేవిధంగా విద్యుత్ స్థంబాల వద్దకు,ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు.వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్ ఫార్మర్లతో,కరెంటు మోటార్లతో జాగ్రత్త వహించాలని సూచించారు.అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే పోలీస్ వారికీ లేదా డయల్ 100 నెంబర్ కి కాల్ చేయాలని పేర్కొన్నారు.

# నాగోల్ చౌరస్తాలో 63 అడుగుల మట్టి గణనాథుడి విగ్రహం ప్రతిష్ఠ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- నాగోల్ చౌరస్తా వద్ద తిరంగా యూత్ ఆధ్వర్యంలో 63 అడుగుల ఎత్తైన మట్టి విగ్నేశ్వర స్వామి విగ్రహంను ప్రతిష్ఠించారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఈ సందర్భంగా జెబి కంపెనీ జనరల్ మేనేజర్ వి. నరేష్ యాదవ్ స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా ప్రత్యేకంగా విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నామని తెలిపారు.భక్తులు భారీ సంఖ్యలో హాజరై గణనాథుడి ఆశీస్సులు అందుకున్నారు. ప్రాంతమంతా వినాయక నినాదాలతో మార్మోగి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.




# 2000వేల మట్టి విగ్రహాలు పంపిణి చేసిన రామకోటి సంస్థ

గజ్వేల్ ఆగస్టు 27 ( ప్రజా గొంతుక )వినాయక చవితికి పండుగ పర్వదినాన్న మట్టి గణపతులనే వాడాలని ప్లాస్టరప్ తో జీవారసులకు ముప్పు వాటిల్లుతుందని భక్తులకు రామకోటి కార్యాలయంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు.అనంతరం మట్టి గణపతులను రామకోటి కార్యాలయంలో భక్తులకు ఉచితంగా పంపిణి చేసినరామకోటి రామరాజు దంపతులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గత 21సంవత్సరాలనుండి ఏ ఆటంకము లేకుండా స్వయంగా తయారుచేసి భక్తులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వారం రోజుల నుండి మా కుటుంబ సభ్యులం అందరం కలిసి మట్టితో గణపతులను తయారు చేయడం మా అదృష్టం అని ఆనందాన్ని తెలిపారు గత 2 రోజుల నుండి రామకోటి కార్యాలయంలో భక్తులకు గణపతులను పంపిణి చేస్తున్నామన్నారు. ఇప్పటికి 2000 వేల మట్టి విగ్రహాలు పంపిణి చేశామన్నారు. భగంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. అందరికి గణపతి ఆశీస్సులు కలగాలని కోరారు.

# ఘనంగా పూజలందుకున్న మహా గణపతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్వినాయక చవితి సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మొదటి రోజు గణేష్ పూజ కార్యక్రమం సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ పూజ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ



మహేష్,కార్యవర్గ సభ్యులు కంచర్ల మధుసూదన్, కలగోని వేంకటేష్,మాజీ అధ్యక్షులు పబ్బు శ్రీనివాస్ గౌడ్,మునుకుంట్ల నర్సింహా గౌడ్, సంఘం సీనియర్ సభ్యులు గోపనబోయిన నాగేష్, ఈడ్డుల మస్తాన్ బాబు యాదవ్, గుండ్ల అశోక్,నెల్లికంటి హరిప్రసాద్ ఈడ్డుల కేశవ్,గుండ్ల అనిల్,ఎల్లంకి సురేష్ చారి, బుర్ర శివకుమార్, నెల్లికంటిశ్రీకాంత్,గుండ్ల.లింగస్వామి,వెంకిరలశివ,బుర్రవిజయ్,అలిసేరి శ్రీకాంత్,చందుపట్ల సాయి నేత,ఎల్లంకి శివ,పక్కిరు వంశీదర్, బుర్ర శ్రీకాంత్ సందగళ్ళ నవిన్ బాతరాజు శివకృష్ణ,బాలు, హర్షవర్దన్,తదితరులు పాల్గొన్నారు



# పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి

-శ్రీరామ్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యామ్ ప్రసాద్ శ్రీరామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బంక మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు27) సూర్యాపేట :పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని శ్రీరామ్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ని అలంకార్ బజార్ లో శ్రీరామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బంక మట్టితో చేసిన వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రతిష్టించి,పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.దాదాపుగా 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాసం జగన్, వీర్లపాటి రమేష్, గుడిపాటి సురేష్, పోతుగంటి మనోహర్, పాలవరపు రంగనాథ్, బొగ్గవరపు శ్రీనివాస్, మురారిశెట్టి శ్రీధర్, మహంకాళి రమేష్, బూర్లె మధు, గుడిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మహిళా శిశు సంక్షేమ శాఖలో సిబ్బంది

## ఖాళీలపై రాష్ట్ర అధికారుల నిర్లక్ష్యం




పిల్లల భద్రత, భవిష్యత్ ప్రమాదంలో ప్రజా గొంతుక న్యూస్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని మహిళా %-% శిశు సంక్షేమ శాఖ పరిధిలో జిల్లాలలో పనిచేస్తున్న బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్, బాలసదనాలు, శిశుగృహాలు (అనాధ పిల్లల హాస్టళ్లు )వంటి కీలక సంస్థల్లో సిబ్బంది కొరత తీవ్ర సమస్యగా మారింది. 24 గంటలు పిల్లల కోసం పనిచేయాల్సిన ఈ వ్యవస్థలు చాలా జిల్లాల్లో సిబ్బంది లేమితో సక్రమంగా నడవకపోవడం ఆందోళన కలిగిస్తోంది.రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జిల్లాలో చాడీల పోస్టులపై స్పష్టమైన ఆదేశాలు లేకుండా గత రెండు సంవత్సరాలుగా ఖాళీ పోస్టులను నింపకపోవడం వల్ల పిల్లల సమస్యలు పరిష్కారంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని సామాజిక కార్యకర్తలు విమర్శిస్తున్నారు. సిబ్బంది లేకపోవడం వలన సరైన పర్యవేక్షణ జరగక, చాలాచోట్ల శిశు విక్రయాలు, బాలికలపై హింసా సంఘటనలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు పెరుగుతున్నాయి. అవగాహన లోపం కారణంగా చిన్నారులు తప్పుదోవ పట్టి తప్పుడు అలవాట్లకు బానిసలు అవుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. సిబ్బంది కొరత కారణంగా పిల్లలకు అందవలసిన ఆర్థికంగా లబ్ధి కూడా అందడం లేదు. అనేక చోట్ల సిబ్బంది లేకపోవడం వల్ల హోమ్స్‌లో ఉన్న పిల్లలను వేరే జిల్లాలకు తరలించే పరిస్థితి ఏర్పడింది. దీంతో పిల్లలు సరైన సౌకర్యాలు, రక్షణ, పర్యవేక్షణ పొందలేక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కొరత వలన ఉన్న వారి మీద ఒత్తిడి పడటం వల్ల కొన్ని జిల్లాలో ఉన్న సిబ్బంది కూడా రాజీనామా చేసి పరిస్థితి వచ్చింది బాల రక్ష భవన్లలోనే జిల్లా బాలల అధికారులు ఖాళీలు %-% 9 జిల్లాలు, 10 జిల్లాల్లో ఖాళీలు ఉన్నాయి అంటే . ఈ జిల్లాలలో పరిస్థితి ఆ జిల్లాల్లో పిల్లల పరిరక్షణ వ్యవస్థ ఎలా నడుస్తుందో, ఏ విధంగా సేవలు అందిస్తుందో అనేది పెద్ద ప్రశ్నగా మారింది, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలలో మాత్రం జిల్లా అధికారుల ఇష్టప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేసి పోస్టులను భర్తీ చేస్తున్నట్లు సమాచారం బయటకు వచ్చింది. ఒకే శాఖలో ఒకే విధమైన నియమాలు పాటించకుండా, జిల్లాల వారీగా విభిన్న విధానాలు అనుసరించడం అన్యాయం అని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.పిల్లల సంక్షేమం అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం కాబట్టి రాష్ట్ర అధికారులు వెంటనే స్పందించి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని, అన్ని జిల్లాల్లో సమానత్వంతో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పిల్లలకు తగిన రక్షణ మరియు సేవలు అందేలా చూడాలని సామాజిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సిబ్బంది కొరతతో బాధపడుతున్న ఈ సంస్థల్లో వెంటనే ఖాళీల భర్తీ జరిగితేనే అనాధ పిల్లలు, సమస్యల్లో ఉన్న బాలలు సరైన రక్షణ పొందగలరని సామాజిక కార్యకర్తలు ఆవేదనను వ్యక్తం చేశారు.



## వినాయక చవితి శుభాకాంక్షలు

దబ్బుటి శేఖర్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ వినాయక చవితి పండుగ సందర్భంగా సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని లక్ష్యంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వినాయకుడి ని నెలకొల్పాను మట్టి వినాయకుని పూజించడం వల్ల మనకు ఎంతో పర్యావరణానికి హాని కలవకుండా జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశాను కావున ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని పూజించాలని ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో యు.మల్లేష్ , పరమేష్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ప్రాంగణంలో మట్టి గణపతి నవరాత్రులు

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 27/ కొత్తగూడెం: ఆర్టీసీ ప్రాంగణంలోని మైసమ్మ తల్లి ఆలయంలో కిరణ్ కుమార్ గండికోట ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి గణపతిని ప్రతిష్టించి గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను కొండవీటి దత్తాత్రేయ శర్మ నిర్వహించారు.ఈ సందర్భంగా, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, వినాయక చవితి పండగ ప్రకృతి పూజగా ప్రసిద్ధి చెందిందని, మానవ జీవితం ప్రకృతితో ముడిపడి ఉందనే సత్యాన్ని ఈ పండగ చాటి చెబుతుందని అన్నారు. పూర్వకాలంలో మట్టితో చేసిన విగ్రహాలనే పూజించేవారని, ఇవి పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించవని గుర్తు చేశారు.మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణ మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోతాయి, తద్వారా నీటి కాలుష్యం జరగదు. రసాయనాలతో తయారు చేసిన రంగుల విగ్రహాలు నీటిలో కరగవు. వీటి వల్ల నీరు కలుషితమై చెరువులు, కుంటల్లోని జీవరాశికి హాని కలుగుతుంది. దీని ప్రభావం మానవులపైనా దీర్ఘకాలంలో ఉంటుంది.ఈ పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, నిత్యం వేలాది మంది ప్రయాణించే బస్టాండ్ ఆవరణలో మట్టి గణపతిని ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించడం పట్ల కిరణ్ కుమార్ గండికోటను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో చదలవాడ సూరి, సురేష్ శ్రీనగర్, అఫ్జల్, కంచు శ్రీనివాస్, రామ్ నాయక్, హమాలి రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలి

చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్ ల ఆధ్వర్యంలో మట్టి వినాయక గ్రహాల పంపిణీప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు27) సూర్యాపేట: గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విఘ్నాలు తొలగిపోయి, గణనాథుడి ఆశీస్సులతో అందరికీ విజయాలు సిద్ధించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చల్లా లక్ష్మీప్రసాద్ లు ఆకాంక్షించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భూమి రెడ్డి హాస్పిటల్ వద్ద ప్రజలకు మట్టితో చేసిన వినాయకుని విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి బంక మట్టి వినాయకుని విగ్రహాలు, క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.పర్యావరణ కాపాడడంలో భాగంగా క్లాత్ బ్యాగును పంపిణీ చేశామని అన్నారు. మట్టి విగ్రహాలు వాడడం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాల వలన, నీళ్లు కలుషితమై ఎన్నో జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు భక్తి శ్రద్ధలతో వినాయకుని పూజిస్తారని తెలిపారు. అనంతరం సూర్యాపేట పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆరవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్, బొమ్మిడి లక్ష్మీనారాయణ,రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, మిట్టపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మల్లెందొడ్డి గ్రామంలో సమస్యల తిష్ఠ

– సిసి రోడ్లు లేక రోడ్లపైనే నిలిచిన మురుగు.– సమస్యలను పట్టించుకోని పాలకులు,అధికారులు.– గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తాం...– నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు సుదర్శన్ నాయుడు.ప్రజాగొంతుక ప్రతినిధి /మల్దకల్:మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి గ్రామంలో 10 సంవత్సరాల నుండి సమస్యలు తిష్ట వేశాయని ఓట్ల సమయంలో ఇండ్ల ముందర కొచ్చి ఓటు అడిగి అధికారాన్ని పొందుతున్నా, కష్టకాలంలో ప్రజల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు సుదర్శన్ నాయుడు విమర్శించారు. చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కేవలం ఓట్లు దండుకునే ప్రయత్నమే తప్ప సమస్యను పరిష్కరించే ప్రభుత్వం కాదని అధికారులు మొద్దు నిద్రను వీడి ఇలాంటి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. బీసీ కాలనీలో సీసీ రోడ్డు లేక తాత్కాలిక రోడ్డుపై మురుగు పారుతున్నా పాలకులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజల సమస్యలపై అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుటకై త్వరలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## 800 వందల మట్టి విగ్రహాలు పంపిణి చేసిన కార్పొరేటర్ పోశాలపద్మస్వామి గౌడ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వినాయక చవితికి పండుగ పర్వదినాన్న మట్టి గణపతులనే వాడాలని ప్లాస్టరప్ తో జీవారసులకు ముప్పు వాటిల్లుతుందని భక్తులకు శంభునిపేట జంక్షన్ లో ఏర్పాటు చేసిన మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంపిణి చేసిన కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ దంపతులు.ఈ సందర్బంగా మాట్లాడుతూ....గత 5సంవత్సరాల నుండి ఏ ఆటంకము లేకుండా స్వయంగా తయారుచేసి భక్తులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.గత వారం రోజుల నుండి మా కుటుంబ సభ్యులం అందరం కలిసి మట్టితో గణపతులను తయారు చేయడం మా అదృష్టం అని ఆనందాన్ని తెలిపారు.గత 2 రోజుల నుండి శంభునిపేట జంక్షన్ లో ఇప్పటికి 800 వందల మట్టి విగ్రహాలు పంపిణి చేశామన్నారు.భగంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు.అందరికి గణపతి ఆశీస్సులు కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ మహిళా ప్రెసిడెంట్ శృతి మహిళా,41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు,మున్సిపాలిటీ సిబ్బంది జవాన్లు తదితరులు పాల్గొన్నారు.






## సిపిఎం, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక సమస్యలపై సర్వే:సత్తుపల్లి ఆగష్టు 27,

ప్రజా గొంతుకు న్యూస్: సిపిఎం, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక సత్తుపల్లి పట్టణ ప్రాంతంలో అంబేద్కర్ లో నగర్ వివిధ ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ డ్రైనేజీ అస్సాంపూరితంగా నిర్మించటం వల్ల డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు, అదేవిధంగా మురుగునీరు చేరి దోమలు, పందులు తిరుగుతున్నాయి కొన్ని ప్రాంతాల్లో అసలు డ్రైనేజ్ లేని పరిస్థితులు ఉన్నాయి అంతేకాకుండా అర్హులైన పేదలకు ఇల్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు వర్షాకాలం ప్రారంభమై అంబేద్కర్ నగర్ ప్రాంతంలో దోమలు మందు బ్లీచింగ్, పిచికారి చేయాలని అదేవిధంగా సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గాని మా సమస్యలు పరిష్కరించట్లేదని ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు, అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు రావుల రాజబాబు, స్థానికులు రామలక్ష్మి, వంశి, చల పల్లి వెంకటేశ్వరరావు మదన్మోహన్ జ్యోతి, అన్నపూర్ణాదేవి, పద్మ మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు కాలనీ సమస్యలు పరిష్కరించాలి. సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక సత్తుపల్లి పట్టణ ప్రాంతంలో, అంబేద్కర్ లో నగర్ వివిధ ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ డ్రైనేజీ అస్సాంపూరితంగా నిర్మించటం వల్ల డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు, అదేవిధంగా మురుగునీరు చేరి దోమలు, పందులు తిరుగుతున్నాయి కొన్ని ప్రాంతాల్లో అసలు డ్రైనేజ్ లేని పరిస్థితులు ఉన్నాయి అంతేకాకుండా అర్హులైన పేదలకు ఇల్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు వర్షాకాలం ప్రారంభమై అంబేద్కర్ నగర్ ప్రాంతంలో దోమలు మందు బ్లీచింగ్, పిచికారి చేయాలని అదేవిధంగా సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గాని మా సమస్యలు పరిష్కరించట్లేదని ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు, అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు రావుల రాజబాబు, స్థానికులు రామలక్ష్మి, వంశి, చల పల్లి వెంకటేశ్వరరావు మదన్మోహన్ జ్యోతి, అన్నపూర్ణాదేవి, పద్మ మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం28 ఆగస్టు2025



# ఘనంగా ప్రారంభమైన గణేశ్ ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. ఒకవైపు భారీ వర్షాలు పడుతున్నప్పటికీ కొంత ఇబ్బందికరమైన వాతావరణంలో నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసినారు. నాగులవంచ బస్టాండ్ గణేష్ ఉత్సవాల కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు పులిహోర రవ్వకేసరి స్వీట్లు పంపిణీచేశారు. నిర్వాహకులుఅయినాల గోవిందరావు లెనిన్ కుమారి కూతురు అల్లుడు అర్చన సందీప్‌పీటలపై కూర్చున్నారు. పూజారిరాళ్ల బండి శ్రీనివాస్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య జర్నలిస్ట్‌జొన్నలగడ్డ మల్లేశ్వరి అయినాల గోవిందరావుబెంగళూరు బేకరీఎస్ ఏ రక్షిత్ పేర బోయిన సతీష్ మంద నిక్లేష ఎస్ కే నాగుల మేర జొన్నలగడ్డ సందీప్ రెడ్డి జొన్నలగడ్డ సాయి కంచర్ల పూర్ణచంద్రరావుబిళ్ళ కంటి గోపి దుగ్యాల బసవయ్య బిళ్ళ కంటి వంశీ వినోద్ కామిశెట్టి కోటి ఆళ్ల గోపి అన్నవరపు వెంకటేష్ మేకల నవీన్ ఎస్. కే అన్వర్ గంధం వంశీపేర బోయిన మహేష్ వడ్డెబోయిన వీరబాబు కందిమల్ల మహేష్‌మంద నిఖిలేష్‌కాసాని బాలకుమార్‌మంద జగన్ ఎస్ కే అఖిమ్‌ఎస్ కే అమీద్ ఎస్ కేచిన్న మీరా గ్రామస్తులు తోట సత్యం బైరు శ్రీరాములు ధర్మపురి వీర కోటి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి మెదక్ లోని గోల్కొండ వీధి అతలాకుతలం పలు ఇళ్లల్లోకి వరద నీరు


సురక్షిత ప్రాంతానికి తరలించిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ గిద్దకింది ప్రవీణ్ కుమార్ప్రజాగొంతుక మెదక్ ప్రతినిధి ఆగస్టు 27)నిన్నటి నుంచి కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు మెదక్ పట్టణంలో ఉన్నటువంటి గోల్కొండ వీధి లో కి భారీగా వరద నీరు చేరడంతో అక్కడ నివసిస్తున్నటువంటి పలు ఇళ్లల్లోకి వరద నీరు చేరి వారి నిత్యావసర సరుకులు అన్ని తడిసిపోయాయి మరికొన్ని ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరినటువంటి ఇండ్లలోంచి సురక్షిత ప్రాంతానికి వారిని తరలించడం జరిగింది . పక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వారికి పునరావాసం కల్పించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఆర్డిఓ రమాదేవి మేడం గారు మరియు డిప్యూటీ తహసిల్దార్ మహేందర్ ఆర్ ఐ లక్ష్మణ్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు గారు పాల్గొని భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అక్కడే వర్షాలు తగ్గేంత వరకు ఉండాలని సూచించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ ప్రవీన్ కుమార్ గారు మాట్లాడుతూ మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని సమాచారం ఉన్న నేపథ్యంలో అధికారులు సూచించినటువంటి ప్లేస్ లోనే సురక్షితంగా ఉండాలన్నారు అక్కడే భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వర్షాలు తగ్గు ముఖం పట్టేంతవరకు ఇక్కడే ఉండాలని సూచించడం జరిగిందన్నారు ఇంకా ఎవరైనా శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వినాయక చవితి శుభాకాంక్షలు ముస్కు నిశాంత్ రెడ్డి

గొల్లపల్లి మండలం ఆగస్టు 27 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల ప్రజలకు కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలూ కలగాలని, విజయాలు సిద్ధించాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని తెలిపారు





# భారీ వర్షాల నేపథ్యంలో ఎంఎల్ఏ విస్తృత పర్యటన,బాధితులకు నేనున్నానంటూ హామీ

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 27) గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మెదక్ ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ గారు మెదక్ పట్టణంలోని పలు వార్డులల్లో లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.దీనిలో భాగంగా మెదక్ 18 వ వార్డులో ఫజియా బేగం అనే మహిళ గృహం పాక్షికంగా ధ్వంసం కాగా ఇంటిలోకి నీళ్ళు చేరాయి.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ బాధితురాలికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అక్కడికక్కడే సంబధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జరిగింది.నేటి ఈ దుస్థితికి గత పాలకుల పాపమే అని ఎంఎల్ఏ మండిపడ్డారు.మెదక్ రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి అని డ్రైనేజీ సిస్టమ్ సరిగా లేకపోవటమే లోతట్టు ప్రాంతాలు మునిగి పోవటానికి ప్రధాన కారణం అని తెలిపారు.మన ముఖ్యమంత్రి హైడ్రా తీసుకువచ్చింది ఇలాంటి విపత్తుల నుండి భవిష్యత్ తరాలను కాపాడటానికి అని అన్నారు.కానీ ప్రతిపక్షాలు ప్రతి చిన్న అంశాన్ని రాజకీయ కోణంలో చూస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు అని అన్నారు.గత పాలకుల 10 ఏళ్ల పాలన ప్రజలకు 100 ఏళ్ల శాపంగా మారిందని,మెదక్ వెనుకబాటుకు కారణం అయిన వ్యక్తులే ఇప్పుడు నీతులు చెప్పటం దయ్యాలు వేదాలు చదివినట్టు ఉందని ధ్వజం ఎత్తారు.సమస్యాత్మక ప్రాంతాలు ఒక్కొక్కటిగా అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే 10 ఏళ్లలో ఇలాంటి పరిస్థితుల్లో లేకుండా ఉండే విధంగా ప్రణాళికబద్దంగా ముందుకు పోతున్నాం అని తెలిపారు.ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎంత ఖర్చు అయిన సరే మెదక్ ప్రజల మరియు ప్రాంత అబివృద్ధి కోసం చివరి శ్వాస వరకు పోరాడుతానని ఎంఎల్ఏ రోహిత్ స్పష్టం చేశారు.

# సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

రక్తదానం మరియు ఉచిత ఆరోగ్య శిబిరం ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్( మెడిద రవీందర్ రెడ్డి) కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ సయ్యద్ నసీర్ జన్మదిన వేడుకలు ఈ రోజు విశేషంగా, ఉత్సాహభరితంగా, సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించబడ్డాయి. సాధారణంగా పుట్టినరోజు వేడుకలు కేవలం శుభాకాంక్షలతో, కేక్ కటింగ్‌తోనే పరిమితమైపోతుంటే, సయ్యద్ నసీర్ తమ జన్మదినాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చి, ప్రజలకు మేలుచేసే ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించబడగా, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం అనే నానుడిని నిలబెట్టే విధంగా పెద్ద సంఖ్యలో యువకులు, శ్రేయోభిలాషులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ప్రతి చుక్క రక్తం ఒక విలువైన ప్రాణాన్ని కాపాడగలదని, అందుకే ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలని వైద్యులు మరియు అతిథులు పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ పులి ధర్మేందర్ ( ఎంబీబీఎస్, ఎండి. డిసిహెచ్) చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు మరియు మందులు అందించారు. ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లలకు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరమని, ఈ తరహా ఆరోగ్య శిబిరాలు చాలా ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన దానం అని, ఇది మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అలాగే సన్ షైన్ స్కూల్ విద్యార్థులకు కేవలం విద్య మాత్రమే కాకుండా, సేవా భావం, దేశభక్తి, పరిశుభ్రత వంటి విలువలను కూడా నేర్పడంలో ముందంజలో ఉందని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు మరియు శ్రేయోభిలాషులు అందించిన ప్రేమ, ఆదరణకు నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు . రక్తదానం అనేది ప్రాణాలను రక్షించే అమూల్యమైన దానం, కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ దాతృత్వంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అదనంగా ఆయన నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసి పేద ప్రజలకు తోడ్పాటునందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రముఖ సభ్యులు పెద్దపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోడకుంట రామ్‌కిషన్, లయన్ జయపాల్ రెడ్డి, శశాంక, మీసాల సత్యనారాయణ, పెద్దపల్లి రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, జక్కుల సైల్లు, మట్టా రామ్‌రెడ్డి, హరిప్రసాద్, పాంపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుమ్, జెస్సి, సుప్రియ, జోష్ణ, శ్రీలక్షిత, నరేష్, మోహన్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ప్రోత్సాహమే ఇలాంటి సేవా కార్యక్రమాలకు బలమని పేర్కొన్నారు.









# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

ఎం ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు27) సూర్యాపేట : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ముప్పారపు మురళీ ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పారపు నాగేశ్వరరావు, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట అధ్యక్షులు ముప్పారపు నరేందర్ అన్నారు. బుధవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో ముప్పారపు మురళీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుండి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని కోరారు.రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల నీటి కాలుష్యం జరగకుండా, జలచరాలకు హాని కలగకుండా పర్యావరణాన్ని కాపాడవచ్చని అన్నారు.ఇంట్లో పూజించే వందలాది మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ట్రస్ట్ గౌరవ సలహాదారు జె.శశిధర్ మాట్లాడుతూ మట్టితో చేసిన విగ్రహాలు పూజించడం మనకు, మన ముందు తరాలకు మంచి జరగడమే కాకుండా పంచ భూతాలను దైవంగా భావించినట్లే అన్నారు.అనంతరం సూర్యాపేట ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రసాయనాలు, రంగులు ఉపయోగించిన విగ్రహాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు.ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎంఎం ఫౌండేషన్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమాలు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, సభ్యులు మొరిశెట్టి యోగి, కొత్త మల్లికార్జున్, బహురోజు ఉపేంద్ర చారి, ఉప్పల సత్యనారాయణ, ముప్పారపు ధనమ్మ, ముప్పారపు సువర్చలవాణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామ పరిదిలొని శ్రీశ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం నందు వినాయక చవితి సందర్భంగా స్వామివారికి అభిషేకం మరియు మంగళహారతి గణపతి హెూమము నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నూతన వరసిద్ధి వినాయక దేవస్థానం ఉత్సవ కమిటీ వారు అధ్యక్షులు పన్నాల శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వంగరి రవీందర్ ఉపాధ్యక్షులు సామిడి శ్రీనివాస్ రెడ్డి దేవేందర్ గౌడ్,కోశాధికారి పిల్లలమరి సాయికుమార్ సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి ప్రదీప్ రెడ్డి సభ్యులు కొయ్యడి లింగం గౌడ్ వినుకొండ సత్యనారాయణ ఆకిటి నవీన్ రెడ్డి నల్లంకి శేఖర్ గౌడ్ రీక్కల మహేందర్ రెడ్డి పున్న సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానము నందు ప్రజలు అధిక మందిలో వచ్చి బాల గణపతి రూపంలో దర్శనమిచ్చిన గణపతిని భక్తులు దర్శనం చేసుకున్నారు.

# అప్రమత్తంగా ఉండండి జిల్లా పాలన యంత్రాంగం అండగా ఉంది



మెదక్ ఆర్డీవో రమాదేవి ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 27)బుధవారం భారీ వర్షాలు నేపథ్యంలోమెదక్ మున్సిపాలిటీ అంబేద్కర్ కాలనీ వార్డ్ నెంబర్ 27లో నీళ్లు చేరిన ఇండ్లను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు.ప్రజలకు పలు సూచన చేస్తూవాతావరణం ప్రతికూల ప్రభావంతో వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కుదుస్తున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని అధికార యంత్రాంగం సహాయక చర్యలు చేపడుతుందని వివరించారు.

# ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల పురపాలక ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సీతారామచంద్ర స్వామీ దేవాలయ ఛైర్మన్ బొబ్బిళ్ల మురళి.బుధవారం రోజున శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో భారత్ సేవా సహకార ఫోరం చైర్మన్ శ్రీ



బసవరాజు శ్రీనివాస్ సౌజన్యంతో భారత్ సేవ సహకార ఫోరం చౌటుప్పల సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి బిఎస్ఎఫ్ ట్రస్టు సభ్యులు ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక చవితి పురస్కరించుకొని ఈరోజు దేవాలయంలో మహా గణపతి నవరాత్రుల్లో మొదటి రోజు కార్యక్రమం శ్రీపెద్ది కిషోర్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ అష్టోత్రం నిర్వహించడం జరిగింది వినాయక చవితి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మహాగణపతినీ దర్శించుకుని తీర్థ ప్రసాదము తీసుకున్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

మాజీ కార్పొరేటర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ యేలుగం లీలావతి సత్యనారాయణ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాలను పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో ప్రజలకు స్థానిక నాయకులు వినాయకులను పంపిణీ చేశారు.దేవాదయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆదేశాల మేరకు 1000 మట్టి విగ్రహలను ప్రజలకు పంపిణి చేస్తున్నామని 23వ డివిజన్ మాజి కార్పొరేటర్,మాజి స్టాండింగ్ కమిటి మెంబర్ యెలుగం లీలావతి సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా యెలుగం లీలావతి సత్యనారాయణ మాట్లాడుతూ...ప్రజలందరూ మట్టి గజపతులు పూజించి పర్యవరణన్ని కాపాడాలని కోరుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో భాషకర్ల హరిక్రష్ణ పటేల్,మంత్రి కమాలకర్,లక్కర్స్ మోగిళి,రావుల రాజీవ్,గోంద ప్రసాద్,ఆదేపు శ్రలత,ఉమ,రమ ఉన్నారు.



# భారీ వర్షానికి కూలిన పాఠశాల భవనం..

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు 27//గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా హత్నూర మండలం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని,శిథిలావస్తలో ఉన్న తరగతి గదులు వర్షానికి తడిసి వెనుక భాగంలో భవనం గోడకూలిపోయింది. పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఆ ప్రాంతంలో క్రీడలు ఆడుకునేవారు. .వినాయక చవితి సెలవులు ఉండడంతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు, ఈ పాఠశాల భవనం గత 1959 సంవత్సరం క్రితం నిర్మించారని పూర్వ విద్యార్థులు గుర్తు చేశారు. ఈ పాఠశాలలో దౌల్తాబాద్ గ్రామమే కాకుండా చుట్టు పక్కల గ్రామాలైన కాసాల, మంగాపూర్, నస్తీపూర్, రెడ్డి ఖానాపూర్, హత్నూర, నర్సాపూర్. ఆవంచ. తదితర గ్రామాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు ఎంతోమంది చదువుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదిగారని గ్రామస్తులు తెలిపారు.



# మట్టివినాయకున్నిప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించిన...

జిల్లాకలెక్టర్,బి.యం.సంతోష్.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.బుధవారం సమీకృత జిల్లాకార్యాలయాలసముదాయం (కలెక్టర్ వారిక్యాంపస్)ఆవరణలోవినాయకచవితిసందర్భంగామట్టి వినాయ కున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలుఘనంగానిర్వహించారు.

ఈసందర్భంగాజిల్లాకలెక్టర్,మీడియాతోమాట్లాడుతూజోగులాంబగద్వాలజిల్లాప్రజలుఆరోగ్యం గా,సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహించారు.సకలవిఘ్నాలుతొలగించేవిఘ్నేశ్వరుడిఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలనిఆయనఆకాంక్షించారు.మట్టివినాయకులను పూజించడం వల్లచెరువులు,జలాశయాలుకలుషితంకావనిమట్టి వినాయకులను పూజించడంమనసంస్కృతి అని జిల్లాకలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో భూపాల్,రెడ్డి,తహశీల్దార్,వీరభద్రప్ప,జిల్లావ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఎంపీడీఓచెన్నయ్య,కార్యాలయసిబ్బంది,తదితరులుపాల్గొన్నారు



# తపాస్పల్లి డ్యాం నుండి చేర్యాల పెద్ద చెరువులోకి నీటి విడుదల. గంగమ్మ తల్లికి పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:27:: చేర్యాల న్యూస్::జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు, బుధవారం నాడు గోదావరి జలాలు తపాస్పల్లి డ్యాం నుండి చేర్యాల పట్టణంలోని పెద్ద చెరువులోకి నీటిని విడుదల చేసిన సందర్భంగా, చేర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో, గంగమ్మ తల్లికి పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు ముత్యాల నాగేశ్వరరావు, జిల్లా పార్టీ నాయకుడు అంకుగారి శ్రీధర్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పూర్మ వెంకటరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి లు మాట్లాడుతూ, చేర్యాల పట్టణ ప్రాంత ప్రజల అవసర నిమిత్తం పంటకు సాగునీరు అందించడం కోసం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పలుమార్లు అధికారులతో మరియు సంబంధిత మంత్రితో రైతుల కష్టాలను వివరించి, తపాసుపల్లి రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేపించడం జరిగిందన్నారు. నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే పల్లా అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం వలన ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమవడమే కాకుండా, ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు, గతంలో కెసీఆర్ ప్రభుత్వ హాయంలో పలు ప్రాజెక్టులు కట్టినప్పటికి, వాటిలో నీళు ళ్ళ నింపలేని దీనమైన స్థితిలో కాంగ్రెస్ పార్టీ పాలన సాగించడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఇన్చార్జి శివగారిఅంజయ్య, పట్టణ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, యాట యాదగిరి, చింతల రవి, సిద్ధి లింగం గుప్తా, ఎర్రోళ్ల రామచంద్రం, చింతల పరుశరాములు ,పాక పరశురాములు, యాట బిక్షపతి, యాట నాగయ్య, పచ్చిమడ్ల మానస గౌడు, రాచకొండ శీను, హౌశర్లకిష్టయ్య, యాట నాగయ్య, బండి సుదర్శనం గౌడ్ , పాక బాలయ్య , పచ్చిమడ్ల బాచి గౌడు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలంలో గురువారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పర్యటించనున్నారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ భవనం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్ తెలిపారు కార్యక్రమానికి మాజి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు



# 23వడివిజన్‌లోమట్టివినాయకులను పంపిణీ చేసిన చిప్ప వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): నగరంలోని 23వ డివిజన్ కొత్తవాడలో అటవీ,దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,23వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ చిప్ప వెంకటేశ్వర్లు 23వ డివిజన్ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ కోసం



ప్రజలందరము కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ......వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక ) ఆగస్టు 27 జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణి చేసిన ఎస్పీ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పర్యావరణ హితమై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పి పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.వనపర్తి ఆగస్టు-27: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కాలుష్య నియంత్రణ కొరకు వనపర్తి జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రజలకు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పండుగలు పర్వ దినాలు ప్రజలు ఆనందంగా తమ కుటుంబంతో గడపడానికి ఏర్పాటు చేసుకున్నవని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరస్పరం ప్రేమ పూర్వకంగా జరుపుకోవాలనేది ప్రధానంగా వాటి ఉద్దేశమని పేర్కొన్నారు.మన సమాజంలో కొన్ని పండుగలు ఇతరులకు ఇబ్బంది కలిగించడమే గాక పర్యావరణానికి కూడా విఘాతం కలిగిస్తున్నాయని అన్నారు.అలాంటి వాటిని ఆపకపోతే మనకే గాక రానున్న తరాలవారిపై కూడా దుష్ప్రభావం చూపుతుందని ఎస్పీ వివరించారు. రసాయనాలతో చేసిన విగ్రహాలు కాక మట్టి ప్రతిమలనే పూజించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వేషన్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, డిసిఆర్బి ఎస్సైలు, తిరుపతిరెడ్డి, బాలయ్య, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సురేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 33 వ వార్డు బిఆర్ ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో

## వార్డులో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు27) సూర్యా పేట: గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని 33 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి అన్నారు. బుధవారం వినాయక చవితి పర్వదినం



సందర్భంగా జిల్లా కేంద్రంలోని 33 వ వార్డు విద్యానగర్, శ్రీరామ్ నగర్ నందు బిఆర్ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో 133 కుటుంబాలకు మట్టి వినాయక విగ్రహాలతోపాటు సాయినాథ్ అపార్ట్ మెంట్ లో ఐదు ఫీట్ల మట్టి గణపతి విగ్రహాన్ని బుధవారం పంపిణీ చేసినట్లు తెలిపారు. వినాయక చవితి పర్వదిన సందర్భంగా గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించారు.గత రెండేళ్లుగా వార్డులో విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని, విఘ్నాలు తొలగి ప్రతి ఒక్కరికి విగ్నేశ్వరుని ఆశీస్సులతో సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని వార్డులో మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల నీటి కాలుష్యం జరగకుండా, జలచరాలకు హాని కలగకుండా పర్యావరణాన్ని కాపాడవచ్చని అన్నారు. విగ్రహాలను మట్టితో చేసిన విగ్రహాలు పూజించడం మనకు, మన ముందు తరాలకు మంచి జరగడమే కాకుండా పంచ భూతాలను దైవంగా భావించినట్లే అన్నారు. రసాయనాలు, రంగులు ఉపయోగించిన విగ్రహాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు.ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో 33 వ వార్డు నాయకులు సతీష్, నాగయ్య, వేణు, శంకర్, చారి, నరసింహ, చారి, రవి తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుడి తొలిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

కూకట్ పల్లి ఆగస్టు 27 ( ప్రజా గొంతుక )కూకట్ పల్లి నియోజకవర్గంలో అయ్యప్ప కన్స్ ట్రక్షన్ కార్యాలయంలో విఘ్నేశ్వరుడి నవరాత్రులలో భాగంగా తొలిపూజ కార్యక్రమంలో కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి,121వ డివిజన్ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్ కావలి చెన్నయ్య సర్వే నెంబర్ 376 జిఎంకే వెంచర్ అధ్యక్షులు అజయ్ చోప్రా, సురేందర్ రెడ్డి, శేఖర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ప్రతి పనికి ఆరంభం విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జరగాలి అనే విశ్వాసంతో ఈ పూజ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజల ఆశీస్సులు, భగవంతుని కృపతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందిని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం28 ఆగస్టు2025

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి . వినాయకునికి వినతి పత్రం అందజేత



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్ రిపోర్టర్/ నూక రాందాసు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని  రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనగా వినాయకుడు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో  వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్స్  విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్లో పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు  గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని మరియు రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు మరియు హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు  రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడదామని తెలిపి స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ మీ రాజకీయ నాయకులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద్,శరత్,సిద్ధార్థ, గణేశ్వర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




## త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ....వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక) ఆగస్టు 27ఎంపీడీవోలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 28వ తేదీన పోలింగ్ కేంద్రాల జాబితాలను  ప్రదర్శించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఆగస్టు 29వ తేదీన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో సంబంధిత మండల అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో ఆగస్టు 30వ తేదీన  రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాల మార్పులపై అభ్యంతరాలపై 28-08-2025 నుండి 30-08-2025 వరకు స్వీకరించాలాన్నారు. ఆగస్టు 31వ తేదీ నాడు అధికారులచే అభ్యంతరాల పరిష్కారం చేయాలన్నారు. సెప్టెంబర్ 2వ తేదీ  నాడు జిల్లా ఎన్నికల అధికారుల  ద్వారా చివరి పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఎందుకు ఈ వివక్ష డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యక్తి అనేనా.....?



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం నారాయణపురం ఎస్సీ కాలనీ దామెర్ల పృథ్వి స్వేరో ఇంటి ముందర రోడ్డు వేయకపోవడం గల కారణం ఏమిటి ? ఎందుకు ఈ వివక్ష నేను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో తిరగటం వలన దీనికి కారణం గత సంవత్సరం మొరపెట్టినా సరే ఇంతవరకు కూడా రోడ్డు వేపించలేదు ఎందరికో మొరపెట్టిన కనీసం పట్టించుకోలేదు ఎందుకు అంటే మీ పార్టీ మనిషిని కాదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రోడ్లు బాగుపడతాయని చెప్పేసి అనుకున్నాం కానీ ఇంత వివక్ష చూపిస్తారని అనుకోలేదు మా ఊరిలో ఈ ఒక్క సీ సీ రోడ్డే ఎందుకు వేపించలేదు అంటే నేను మీ మనిషిని కాదనేగా  మన మధిర నియోజకవర్గ మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క మన మండలానికి 100 కోట్ల శాంక్షన్ చేసిన అని చెప్పుకోవటం తప్ప ఇంతవరకు ఇక్కడేమి పనులు జరగట్లేదు. కనీసం ఇప్పటికైనా ఈ రోడ్డు పరిష్కరిస్తారని ఆశిస్తున్నా ను....పృద్వి స్వేరోనారాయణపురం.

## ఘన నాథునికి ఘనంగా పూజలు..




ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు27//హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపు కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం మొదటి రోజు ముదిరాజ్ సంఘం సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. బొజ్జ గణపయ్య ను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలు తొలగించి విజయాలు కలుగే విధంగా చూడాలని బొజ్జ గణపయ్య ను వేడుకున్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ,అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సిపి రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.  కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా  అధికారులతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. సందర్భంగా సీపీ  మాట్లాడుతూ, ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదేరీతిలో  నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు. పూజా కార్యక్రమంలో  గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్  భీమేష్, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్,మల్లేశం, సిసి హరీష్, ఆర్ఎస్ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన వినాయక నవరాత్రి ఉత్సవాలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 27 : మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో యువకులు, పెద్దలు వినాయక మండపాలను ఏర్పాటు చేసి వినాయకుని ప్రతిష్టించి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో, వైభవపీతంగా, కన్నుల పండుగగా, హిందూ సాంప్రదాయం ప్రతిబింబించేలా నిర్వహించడం జరిగింది. శివంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సాపూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. వినాయకుని ఆశీస్సులతో గ్రామ, మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో , జీవనం కొనసాగించాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకొనడం జరిగిందని గొర్రె వెంకటరెడ్డి అన్నారు.

## జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా డా.మనోహర్-డా.సుజాత దంపతులకు ఘన సన్మానం






ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం శ్రీనగర్ కాలనీ వివిఎం స్కూల్ నందు సన్మాన గ్రహీతలు డాక్టర్ బి ఎస్ జే మనోహర్ ఎంబిబిఎస్ డిజిఓ- డా. సుజాత ఎంబీబీఎస్ దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేముల ప్రేమ్ సాగర్ రాజు, మాజీ కౌన్సిలర్ అట్లూరు మంజుల, అట్లూరి హరిబాబు డాక్టర్ శ్వేత డాక్టర్ సునీల్ వి వి ఎం స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అనిత, సిస్టర్ బెల్లంకొండ పుష్ప, సిస్టర్ దివ్య పాల్గొనగా జొన్నలగడ్డ ప్రసాద్ శ్రీ పారుపల్లి చంద్రశేఖర్ తమ సందేశాలను అందించారు చిరు సన్మాన కవితను భయ్యారపు రామారావు ప్రారంభించగా ప్రశంసా పత్రాన్ని బయ్యారపు శ్రీదేవి సమర్పించారు డాక్టర్ మనోహర్ 1983 హుజూర్ నగర్ విచ్చేసి  1990లో సుజాత మనోహర్ నర్సింగ్ హోమ్ స్థాపించి 35 సంవత్సరాల పాటు హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించి డాక్టర్ గా ఎన్నో క్రిటికల్ కేసులను ఛేదించి విశిష్ట సేవలు అందించి ప్రజల మన్ననలను పొందారని, వారి అసాధారణ వైద్య సేవలకు ఆయన చేసిన కృషికి, వైద్య రంగంలో తాను చూపించిన ప్రతిభ మరియు సామాజిక సేవకు గుర్తింపుగా సేవలకు కృతజ్ఞతగా  ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య వేదిక కమిటీ సభ్యులు బయ్యారపు రవీంద్ర, మీసాల రాంబాబు కొల్లోజు నాగేంద్ర చారి, కొత్తపల్లి మధుసూదన్, భీమ పంగు వెంకటేశ్వర్లు, వేల్పుల మోష, కర్నే శ్రీను, తురక అంజయ్య తదితరులు తెలిపారు.

## నేడు కామారెడ్డి కి. ప్రభుత్వ సలహాదారులు. షబ్బీర్ ఆలీ. ఇంచార్జి మంత్రి. సీతక్క రాక.



కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్. భారీ వర్షాల నేపథ్యంతో కామారెడ్డి జిల్లా మొత్తం అతలాకుతం అయ్యింది జిల్లా లో పరిస్థితి చుడానికి. మంత్రి. సీతక్క. షబ్బీర్ ఆలీ రానున్నర్ షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ. ప్రతి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజల మధ్య కు వచ్చి సహాయం చేయాలి గ్రామాలలో సురక్షత ప్రాంతాలకు ప్రజలను తీసుకొని పోవాలని వారికీ భోజన వసతి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కల్పించాలని తెలిపారు



## వనపర్తి పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

వినాయకునికి పూజ కార్యక్రమం నిర్వహించిన అర్చకులు శాంతి కృష్ణవనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 27 వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ముఖ ద్వారం నందు పట్టణ గణేష్ కమిటీ ఏర్పాటుచేసిన వనపర్తి మహాగణపతి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీర్వాదం తీసుకున్న వనపర్తి పట్టణ కమిటీ నాయకులు పూజా కార్యక్రమంలో వనపర్తి పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు  పాల్గొని గణపతి స్వామి వారి కృపకు పాత్రులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వినాయక చవితి కమిటీ అధ్యక్షులు గా బొల్లంపల్లి నగేష్, ప్రధాన కార్యదర్శి గట్టు వెంకన్న, కోశాధికారి ఆర్ బీ.రవిసాగర్, కమతం చెన్నయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, న్యాయవాది కిరణ్ కుమార్, నరేష్ సాగర్, రాము, నక్క రాములు, బీచ్చుపల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.